రథాలకు కేరాఫ్ చొప్పదండి 6

వాస్తవాలకు చిరునామా 'ఆంధ్రజ్యోతి'

- 22 ఏళ్లుగా బహుమతులు ఇవ్వడం అభినందనీయం
- 'ఆంధ్రజ్యోతి' లక్కీడ్రా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక వాస్తవాలను నిక్కచ్చిగా చెప్పి పాఠకులను ఆకట్టుకుంటోందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి' కరీంనగర్ యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్, బైక్ రేస్ డ్రా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠకుల నుంచి వచ్చిన కూపన్లలో నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతి విజేతలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. ప్రథమ బహుమతి బైక్‌ను ఎన్టీపీసీ రామగుండంకు చెందిన శ్వేత శ్రీహర్ష గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి రిఫ్రిజిరేటర్‌ను గోదావరిఖనికి చెందిన గొడుగు శివకృష్ణ, తృతీయ బహుమతి ఎల్‌ఈడీ టీవీని కరీంనగర్ కశ్మీరుగడ్డకు చెందిన అన్వర్ హుస్సేన్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆంధ్రజ్యోతి పాఠకుల కోసం లక్కీ డ్రా నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు వంద మందికి కన్సోలేషన్ బహుమతులను అందించడం అభినందనీయమన్నారు. బహుమతులు అందు కున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతో ఫోన్‌లో మాట్లాడగా వారు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. డ్రాకు 20 వేలకు పైగా కూపన్లు వచ్చాయంటే పాఠకుల్లో 'ఆంధ్రజ్యోతి'కి ఉన్న ఆదరణ తెలుస్తోందని అన్నారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్, ఎడిషన్ ఇన్‌చార్జి జయంత్‌రావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (అడ్వర్టయిజ్‌మెంట్) దండ జనార్దన్‌రెడ్డి, ఏబీఎన్ స్టాఫ్ రిపోర్టర్ నందవేని శ్రీనివాస్, డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్ పాపారావు, సిబ్బంది బొంగోని శ్రీనివాస్, జె రాజేందర్, శ్రావణ్ కుమార్, గజవాడ ఆంజనేయులు, అయిలేని సురేందర్‌రెడ్డి, బిట్ల లక్ష్మణ్, ఎండీ షుకూర్, దాడి సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కన్సోలేషన్ బహుమతుల వివరాలు 7లో..


డ్రా తీస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, పక్కన బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సిబ్బంది


అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి స్వాగతం పలుకుతున్న ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ కళ్లెపు సంపత్‌రెడ్డి

ఆనందంగా ఉంది...


శ్వేతశ్రీహర్ష, ప్రథమ బహుమతి విజేత, ఎన్టీపీసీ

నేను ఐదు సంవత్సరాలుగా ఆంధ్రజ్యోతి చందాదారుగా ఉన్నాను. క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతిని చదువుతాము. డ్రాలో నాకు ప్రథమ బహుమతి రావడం ఆనందంగా ఉంది. పాఠకులకు బహుమతులిచ్చి ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి కృతజ్ఞతలు.

ఆంధ్రజ్యోతిలో వార్తలు బాగుంటాయి

- అన్వర్‌హుస్సేన్, కరీంనగర్, తృతీయబహుమతి విజేత


ఆంధ్రజ్యోతి దినపత్రిక యాజమాన్యం పాఠకుల కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న లక్కీ డిప్ కార్యక్రమంలో ఈసారి నాకు థర్డ్ ప్రైజ్ ఎల్‌ఈడి టీవీ రావడం సంతోషంగా ఉంది. నగరంలోని మంచిర్యాల చౌరస్తాలో పాన్‌షాప్ నిర్వహిస్తూ ఉంటాను... ఆంధ్రజ్యోతిలో వార్తలు చాలా బాగుంటాయి... డ్రాలో బహుమతి గెలుచుకోవడంతో మరింత అభిమానం పెరిగింది.

క్రమం తప్పకుండా ఆంధ్రజ్యోతి చదువుతా..

- గొడుగు శివకృష్ణ, ద్వితీయ బహుమతి విజేత, గోదావరిఖని


ఆంధ్రజ్యోతి కార్, బైక్ రేసులో రెండో బహుమతి రావడం ఆనందంగా ఉంది. నేను 'ఆంధ్రజ్యోతి'ని క్రమం తప్పకుండా చదువుతాను.

పన్నులు చెల్లించనివారి ఆస్తుల జప్తు

కరీంనగర్ టౌన్, మార్చి 24 (ఆంధ్ర జ్యోతి): నోటీసులుజారీ చేసినా స్పందించక ఆస్తి పన్నులను చెల్లించని బకాయిదారుల ఆస్తులను సీజ్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. సోమవారం రెవెన్యూ అధికారులతో కలిసి రాంనగర్‌లోని లిటిల్ పార్కు, వెంకటసాయి థియేటర్, లేడిస్ ఎంపోరియం ఆస్తులను సీజ్ చేయించి నగరపాలక సంస్థ బ్యానర్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి నగర అభివృద్ధికి సహ కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, ఆర్‌వో భూమానందం, ఆర్‌ఐలు,వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

● అభివృద్ధి పనులను పూర్తి చేయాలి


నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశమందిరంలో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి అభివృద్ధి పనులపై చర్చించారు. 14,15 ఆర్థిక సంఘం, ఎంపీ ల్యాడ్స్, ఎస్సీ సబ్‌ప్లాన్, హెచ్‌డీఆర్, సీఎం హామీ, పట్టణ ప్రగతి, మున్సిపల్ సాధారణ నిధులు, ఇతర గ్రాంట్లతో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లీకేజీ లను వెంటనే అరికట్టాలని సూచించారు. ఎల్‌ఎండీలో నీరు తగ్గినందు వల్ల బూస్టర్ పంపు సెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. నీరు వేళల ప్రకారం నల్లా నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. సమా వేశంలో ఎస్‌ఈ రాజ్ కుమార్, ఈఈలు రొడ్డ యాదగిరి, సంజీవ్, డీఈ లచ్చిరెడ్డి, అయూబ్‌ఖాన్, ఏఈలు పాల్గొన్నారు.

క్షయపై ప్రజలకు అవగాహన కల్పించాలి


ప్రశంసా పత్రాన్ని అందచేస్తున్న జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

సుభాష్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): టీబీ(క్షయ)వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. సోమవారం వరల్డ్ టీబీ డేను పురస్కరించుకుని ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ ఉన్న వ్యక్తి దగ్గినా, తుమ్మినా వచ్చే తుంపర్లను పీల్చడం ద్వారా ఇతరులకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. టీబీ పేషంట్లు తుమ్మినపుడు, దగ్గినపుడు ఇతరులకు వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్నవారు, హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధి ఉన్నవారికి ఈ వ్యాధి త్వరగా సోకే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ దగ్గినపుడు రక్తం పడడం, జ్వరము, బరువుతగ్గడం, తొందరగా అలసిపోవడం, ఛాతిలో నొప్పి లక్షణాలు ఉన్నవారు టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ నిర్ధారణ అయితే 6 నుంచి 12 నెలల వరకు డాట్స్ ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందిస్తారని తెలిపారు. వారు చికిత్స పొందుతున్న సమయంలో పోషకాహారం కోసం నెలకు వెయ్యి రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. అనంతరం టీబీ నివారణలో ఉత్తమ సేవలందించిన వైద్యాధికారులు, టీబీ నోడల్ పర్సన్స్, ఆశా నోడల్ పర్సన్స్‌కు ప్రశంసా పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో స్టేట్ టీం అధికారులు హెపోజిబా, ఉష, సంపత్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సాజిదా, విప్లవశ్రీ, సనజవేరియా పాల్గొన్నారు.

'ప్రజావాణి'కి 169 దరఖాస్తులు


దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి

సుభాష్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణికి 169 దరఖాస్తులు వచ్చి నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ ఆడిటో రియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్య క్రమ ంలో కలెక్టర్ దరఖాస్తులు సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యమిచ్చి త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిని ఆశ్రయిస్తారని, ఆ అర్జీలను సంబంధిత శాఖ అధికారులు స్వీక రించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, లక్ష్మీకిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, కరీంనగర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు, హుజురాబాద్ ఆర్డీవో రమేశ్ పాల్గొన్నారు.

వారసంత వేలానికి సిండికేట్ దెబ్బ

- నాలుగు రోజుల క్రితం వాయిదా పడ్డ వేలం
- ఒక్క రూపాయి ఎక్కువ పెట్టని గుత్తేదారులు


ఎఫ్‌సీఐ సమీపంలో పశువుల సంత (ఫైల్)

జమ్మికుంట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం సమకూర్చే వారసంత వేలం పాటకు సిండికేట్ దెబ్బ తగిలింది. నాలుగు రోజుల క్రితం కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటను ఒక్క రూపాయి ముందుకు కదలనివ్వకుండా సిండికేట్‌గా మారిన గుత్తేదారులు అడ్డుకున్నారు. మూడేళ్ల క్రితం అత్యధికంగా 45.1 లక్షల రూపాయలకు ఓ గుత్తేదారు వారసంత దక్కించుకున్నాడు. ప్రతి ఏటా పెరుగాల్సిన ఆదాయం క్రమేణా తగ్గుతూ వస్తుంది. గత ఏడాది జరిపిన వేలం పాటలో 40.16 లక్షలకు మరో గుత్తేదారు వారసంత పొందాడు. ఆ గడువు మార్చి 31 వరకు ముగుస్తుంది. ఏప్రిల్ 1 నుంచి వారసంత నిర్వాహణ బాధ్యతలు చేపట్టేందుకు ఆసక్తి ఉన్న గుత్తేదారులను మున్సిపల్ అధికారులు వేలంపాటకు పిలిచారు. ఈ నెల 12 నుంచి బహిరంగ వేలం పాటలో పాల్గొనే గుత్తేదారులు రెండు లక్షల చొప్పున 19 వరకు డీడీలు సమర్పించాలని కోరారు. 22 మంది గుత్తేదారులు వేలంలో పాల్గొనేం దుకు రెండు లక్షల చొప్పున 44 లక్షల నగదును డీడీల రూపంలో కార్యాలయంలో అందజేశారు. 20న బహిరంగ వేలానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. గత ఏడాది వారసంతకు వచ్చిన ఆదాయం 40.16 లక్షలను ప్రామాణికంగా తీసుకుని వేలం ప్రారంభించారు. అప్పటికే సిండికేట్‌గా మారిన గుత్తేదారులు రూపాయి కూడా పాడక పోవడం అందరినీ విస్మయానికి గురి చేసింది. దీంతో వేలం పాటను ఈ నెల 25కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

● నేడు అదే సీన్ రిపీట్ కానుందా..?

నాలుగు రోజులు గడువు పెంచినా కొత్త వారి నుంచి డీడీలు రాలేదు. దీన్ని బట్టి చూస్తే గుత్తేదారులు సిండికేట్‌గా మారినట్లు స్పష్టం అవుతుంది. మంగళవారం రెండోసారి బహిరంగ వేలం నిర్వహించేందకుఔ అధికారులు ఏర్పాట్లు చేశారు. గుత్తేదారులు కిందటి ఏడాది లాగే 40.16 లక్షలు మాత్రమే చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. సిండికేట్‌గా మారిన గుత్తేదారుల ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గుతారా, లేదా గతంలో మాదిరిగా మున్సిపల్ సిబ్బందితో వారసంత నిర్వహణ కొనసాగిస్తారా వేచి చూడాలి.

వారసంత ద్వార వచ్చిన ఆదాయం

సంవత్సరం	ఆదాయం
2013-14	23.29 లక్షలు
2014-15	26.89 లక్షలు
2015-16	33.41 లక్షలు
2016-17	40.56 లక్షలు
2017-18	23.60 లక్షలు
2018-19	26.22 లక్షలు
2020-21	31.40 లక్షలు
2021-22	31 లక్షలు
2022-23	45.1 లక్షలు
2023-24	37.65 లక్షలు
2024-25	40.16 లక్షలు

● అధికారులపై గుత్తేదారుల ఒత్తిడి

వారసంత నిర్వాహణకు మున్సిపల్ అధికారులు గుత్తేదారులకు స్థలం కేటాయించాలి. మున్సిపాల్టీకి సొంత భూమి లేక పోవడంతో తాత్కాలికంగా ఎఫ్‌సిఐ సమీపంలో ఓ ప్రైవేట్ భూమిని చూపించారు. అక్కడ పశువుల సంత, వీణవంక రోడ్డు, కొండూర్ కాంప్లెక్స్‌లో రైబజార్ నిర్వహిస్తారు. ప్రైవేట్ భూముల్లో పశువుల సంత, రైబజార్ నిర్వాహణ కష్టం అవుతుందంటూ గుత్తేదారులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. దీన్ని సాకుగా చూపిస్తున్న గుత్తేదారులు వారసంత విషయంలో అధికారులపై అజామాయిషీ చెలయిస్తున్నారు. నిబంధనలు పాటించాలని అధికారులు సూచన చేసిన ప్రతిసారి సొంత భూమి, పశువులకు నీటి తొట్టే లాంటి సదుపాయాలపై నిలదీస్తున్నారు. అధిక వసూళ్లపై పిర్యాదులు అందినా అధికారులు చర్యలు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది.


జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం

మహిళ సంఘాలకు వారసంత నిర్వహణ బాధ్యతలు

- ఎండీ అయాజ్, మున్సిపల్ కమిషనర్

వారసంత బహిరంగ వేలం ఇప్పటికి ఒక సారి వాయిదా పడింది. గుత్తేదారులు గత ఏడాది వచ్చిన ఆదాయం 40.16లక్షల కంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ పాడలేదు. 25వ తేదికి వేలం వాయిదా వేశాం. ఇప్పుడు కూడా అదే పరిస్తితి ఎదురయితే మహిళా సంఘాలకు వారసంత నిర్వాహణ బాధ్యతలు అప్పగిస్తాం.

రాజ్యాంగ పరిరక్షణపై ప్రతి పౌరుడికి వివరించాలి

- జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదంతో ఏడాదిపాటు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర
- ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా వంశీచందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి భారత రాజ్యాంగ పుస్తకం, కాంగ్రెస్ జెండా, అంబేద్కర్ చిత్రపటాలతో ప్రతిగడపకు పాదయాత్ర చేపట్టాలని ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమ నిర్వహణపై సోమవారం డీసీసీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీచందర్‌రెడ్డి మాట్లాడుతూ సంవత్సరంపాటు ప్రతి గ్రామాన్ని, వార్డు, డివిజన్, మండలంలోని ప్రతి గడపను తడుతూ జరిగే దేశవ్యాప్త పాదయాత్ర కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాల సాధనకు రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమాన్ని చక్కగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చేతిలో గాంధీ, అంబేద్కర్ చిత్రపటం, కాంగ్రెస్ జెండాతో ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి పాదయాత్ర చేపట్టాలని సూచించారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా సమన్వయకర్త రుద్ర సంతోష్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, జిల్లా స్థాయి, సమన్వయకర్తలు నమిండ్ల శ్రీనివాస్, పటేల్ రమేష్‌రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, ఇనుగాల వెంకట్రామిరెడ్డి, కరీంనగర్, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిలు పురుమల్ల శ్రీనివాస్, వొడితెల ప్రణవ్‌బాబు, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లన్న పట్నాలు

తిమ్మాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామకృష్ణ కాలనీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఆలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలు సోమ వారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఒగ్గు పూజరుల పట్నం, స్వామి వారి కల్యాణం ఘనంగా జరిపించారు. ఒగ్గు పూజారులు మల్లికార్జున స్వామి వారి చరిత్రను కథ రూపంలో భక్తులకు వివరించారు. అనంతరం అగ్ని గుండం వద్ద బోనాలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొలం అంజయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు ఆవుల ఓదెలు, సంఘ నాయకులు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రైతుల సరుకులు ఏమైతే మనకేంటి?


ఇటీవల కురిసిన అకాల వర్షానికి కొట్టుకుపోయిన రైతుల మక్కలు

చొప్పదండి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షం ధాటికి కళ్ల ముందే కొట్టుకుపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కొట్టుకుపోయిన మక్కలను నీళ్లలో నుంచి తెచ్చుకొని ఆరబోసుకున్నా అధికారుల్లో స్పందన కరువైంది. రైతుల కోసం నిర్మించిన షెడ్లలో వ్యాపారుల సరుకులు పెట్టుకుంటున్నారు. షెడ్లలో స్థలం లేక మార్కెట్‌కు సరుకులు తెచ్చిన రైతులు ఆరుబయట పోసుకుంటున్నారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌లో రెండు రోజుల క్రితం భారీ వర్షానికి రైతులు మార్కెట్ యార్డుల్లో పోసుకున్న మక్కలు తడిసిపోయాయి. షెడ్లన్నీ వ్యాపారుల సరుకులతో నిండిపోగా అధికారులు, రైతులు చేసేదేమీ లేక యార్డులో మక్కలు పోసుకుని నష్టపోయారు. టార్పాలిన్లు కప్పుకున్నప్పటికీ వరద నీరు రావడంతో మక్కలు కొట్టుకుపోయాయి. ఇప్పటికైనా అధికారులు మార్కెట్ షెడ్లను ఖాళీ చేయించి రైతులకు కేటాయించాల్సిన అవసరం ఉంది.



మార్కెట్ షెడ్లలో నిల్వ చేసిన వ్యాపారుల సరుకులు

రథాలకు కేరాఫ్ చొప్పదండి



చొప్పదండి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఆలయాల్లో జరిగే వేడుకల్లో రథోత్సవానికి ప్రాధాన్యం ఉంటుంది. ఏ ఉత్సవమైనా రథాలపై దేవతామూర్తులు, ఉత్సవమూర్తులను ఊరేగించడం అనాదిగా ఆనవాయితీగా వస్తుంది. మారుతున్న కాలంలో రథాలు తయారు చేసే కళ అంతరించింది. ఈ పరిస్థితుల్లో రథాల తయారీ కేంద్రంగా చొప్పదండి నిలుస్తుంది. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి రథాల కోసం చొప్పదండికి వస్తున్నారు భక్తులు. చొప్పదండికి చెందిన పబ్బతి రవీంద్రాచారి రథాల రూపశిల్పిగా పేరొందాడు. ఆయన భక్తుల అభిరుచి మేరకు రథాలను తయారు చేసి అందిస్తున్నాడు. అందరిని ఆకట్టుకునే అందమైన రథాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది చొప్పదండి. చొప్పదండిలోని బస్ స్టేషన్ పక్కన ఉన్న ఓ చిన్న షాపులో పబ్బతి రవీంద్రాచారి రథాలను తయారు చేస్తుంటాడు. చిన్నప్పటి నుంచే రథాల తయారీపై రవీంద్రాచారికి ఆసక్తి ఉంది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, మెదక్ జిల్లాలోని అనేక ఆలయాల్లో ఆయన తయారు చేసిన రథాలే కనిపిస్తాయి. ఆయన వద్ద పని నేర్చుకుని మరి కొందరు రథాలు తయారు చేయడం ప్రారంభించారు.

20 ఏళ్ల క్రితం ప్రారంభం..

చొప్పదండిలో శివకేశవ ఆలయంలో శివరాత్రి జాతరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో రథోత్సవాన్ని నిర్వహిస్తారు. 20 ఏళ్ల క్రితం ఎన్ఆర్ఐ నూతన రథాలను తయారు చేయాలని నిర్ణయించి రవీంద్రచారికి రథం తయారీని అప్పగించారు. వెల్డింగ్ షాపును నిర్వహించే రవీంద్రాచారి రథాల తయారీని ప్రారంభించాడు. రెండు రథాలను అద్భుతంగా తయారు చేసి ఆలయానికి అందించాడు. రథాల శైలి, పనితనాన్ని గమనించిన భక్తులు రథాల తయారీ కోసం రవీంద్రాచారి వద్దకు రావడం ప్రారంభించారు.

విభిన్న రథాల రూపకల్పన...

పురాతన రథాల స్థానంలో భక్తులు నూతన రథాలను తయారు చేయిస్తున్నారు. రథాలపై గుర్రాలు, హంసలు,

పలు ఆలయాలకు అందజేత

విచ్చుకున్న కమలం లాంటి చిహ్నాలతో రథాలను తయారు చేస్తున్నారు. వీటితోపాటు మనుషులులాగే చిరు రథాలను కూడా తయారు చేస్తున్నారు. ఒక్క రథం తయారీకి మూడు నుంచి తొమ్మిది నెలల సమయం పడుతుంది. ఒక్కో రథానికి 3.5 లక్షల నుంచి 15 లక్షల వరకు ఖర్చు అవుతుంది.



రథాన్ని తయారు చేస్తున్న రవీందర్

దొంగతనం కేసులో ఆరు నెలల జైలు

సిరిసిల్ల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో నిందితుడికి ఆరునెలలు జైలు శిక్షతోపాటు, 100 రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్ఐ గణేష్ ఒకప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. 11నవంబర్2024న ముస్తాబాద్ మండలం మద్దికుంట శివారులోని మెట్టు శ్రీరాజరాజేశ్వర ఆలయంలో గల హుండీ దొంగతనం జరిగింది. ఆలయ సూపర్‌వైజర్ పెంజర్ల బాలరాజు ఫిర్యాదుమేరకు కేసు నమోదయింది. ఎస్సైగణేష్ దర్యాప్తు చేపట్టగా దొంగతనానికి పాల్పడిన దుబ్బాక మండలం శిలాజీనగర్‌కి చెందిన పిట్టల అలియాస్ కలియ అంజయ్యని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించగా కోర్టు సిఎంఎస్ ఎస్ఐ శ్రావణ్‌యాదవ్, కోర్టు కానిస్టేబుల్ ఆడెపు దేవేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి ఆరునెలలు జైలుశిక్షతోపాటు, 100రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని గీతకార్మికుడికి గాయాలు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కారు ఢీకొని గీతకార్మికుడికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సోమవారం కాల్వశ్రీరాంపూర్ చెందిన గీత కార్మికుడు బొబ్బిలి రాజయ్య తాడిచెట్లు ఎక్కేందుకు సైకిల్‌పై పందిళ్ల గ్రామానికి వెళ్తుండగా వెనకనుంచి వచ్చిన కారు ఢీకొనగా కింద పడడంతో గాయాలయ్యాయి. రాజయ్యను కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కరీంనగర్‌కు తరలించారు.

పెట్రోల్ బంక్ సీజ్

కాల్వశ్రీరాంపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో లైసెన్స్ లేకుండా నడుపుతున్న భార్గవి పెట్రోల్ పంప్‌ను సోమవారంసీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ తనిఖీలో భాగంగా భార్గవి సర్వీస్‌స్టేషన్ పౌరంబి లైసెన్స్ లేకుండా అక్రమంగా వ్యాపారం చేస్తుండడంతో సీజ్ చేశామన్నారు. పెట్రోల్ బంకులో ఉన్న 20లక్షల 37వేల 248రూపాయల విలువగల 9992లీటర్లపెట్రోల్, 10022 లీటర్లడీజిల్ సీజ్‌చేశామన్నారు. తనిఖీలు డిప్యూటీ తహసీల్దార్లు సంతోషి సింగ్‌ఠాగూర్, రవీందర్ ఉన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య



పర్శరాములు (ఫైల్)

ముస్తాబాద్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గుడిలో గంటకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చిప్పలపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, ఎస్సై సీహెచ్ గణేశ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాడిచర్ల పర్శరాములు (50)కు దాదాపు రూ.20లక్షల అప్పులు ఉన్నాయి. అప్పు తీర్చడం కోసం తనకున్న స్థలంలో కొంత జాగా అమ్ముదామని నిర్ణయించుకున్నాడు. తోవసమస్య పరిష్కారం అయ్యాక అమ్ముకోవాలని సహచరులు సూచించడంతో మనస్థాపం చెందిన పర్శరాములు ఆదివారం రాత్రి గ్రామంలోని ఆలయంలో గల గంటకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పర్శరాములుకు దాదాపు రెండెకరాల పొలం ఉంది. ఇద్దరు కొడుకులున్నారు. పర్శరాములు భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేశ్ తెలిపారు.

తపంచాతో తిరుగుతున్న ఇద్దరి పట్టివేత



పట్టుబడిన నిందితులు



నిందితుల వద్ద లభ్యమైన తపంచా

రాయికల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తపంచాను ఎవరికైనా అమ్మేందుకు తీసుకువచ్చి ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామస్థులకు చిక్కగా వారిని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన పవన్, సునీల్ అనే వ్యక్తులు మండలంలోని బషీర్‌పల్లె, చింతలూరు గ్రామాల్లో ఉంటూ కూలి పని చేసుకుని బతుకుతున్నారు. వారు కొద్ది రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుంచి ఒక తపంచా తీసుకొని వచ్చారు. సునీల్ ఆ తపంచాను రహస్యంగా ఎవరికైనా అమ్మమని పవన్‌కు అప్పగించాడు. పవన్ సోమవారం రామాజీపేట గ్రామంలో తపంచాను అమ్ముదామని ప్రయత్నించగా గ్రామస్థులు గమనించి వారిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి ఒక కంట్రీమేడ్ తపంచా, ఒక లైవ్ రౌండ్ బుల్లెట్‌ను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై సుధీర్ రావు తెలిపారు.

విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా

కరీంనగర్ క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన మర్రి స్వామి తన ఇంటి కోసం విద్యుత్ చౌర్యానికి పాల్పడిన కేసులో కరీంనగర్ కోర్టు 13,071 రూపాయల జరిమానా విధించినట్లు కరీంనగర్ ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ సాదుల్లాబాబా తెలిపారు. స్వామి గతంలో కూడా ఒకసారి విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు, అప్పుడు కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. మళ్లీ అదే నేరానికి పాల్పడగా కరీంనగర్ కోర్టు అతడికి మూడు నెలల జైలుశిక్ష లేదా జరిమానా చెల్లించాలని తీర్పు వెలువరించినట్లు పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలలో విద్యార్థికి తీవ్రగాయం



చికిత్స పొందుతున్న అశ్విత్

మానకొండూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థికి తీవ్రగాయం అయినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కొమ్మగల్ల అశ్విత్ అనే విద్యార్థి దేవంపల్లి గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం రాత్రి పాఠశాలలో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. బెడ్ పై ఉన్న అశ్విత్ విద్యుత్‌సరఫరా నిలిచిపోవడంతో బయటికి వెళ్లేందుకు కిందికి దిగుతుండగా కిందపడగా బెడ్‌కు ఉన్న ఇనుప రేకు కుడి కాలు మోకాలు నుంచి పాదం వరకు గీసుకపోయింది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో గమనించిన తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు 108 వాహనం ద్వారా చికిత్స నిమ్మితం కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

● 2.2 కిలోల గంజాయి స్వాధీనం



అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రాములు

కోరుట్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద 2 కిలోల 200 గ్రాముల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మెట్‌పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు వివరాలను కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ బాబుతో కలిసి వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణానికి చెందిన గోల్కొండ హరీష్, బోల్లంపల్లి అభిషేక్, ఒరిస్సాకు చెందిన దీపక్ అనేవ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి వాటిని చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి మెట్‌పల్లి, కోరుట్ల, జగిత్యాల పరిసరప్రాంతాల్లో యువకులకు అధిక ధరకు విక్రయిస్తున్నారు. సోమవారం మేడిపల్లి మండలం సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వవద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తుండగా వారిని మేడిపల్లి ఎస్ఐ శ్యాంరాజు పట్టుకునే ప్రయత్నం చేశారు. నిందితులు పారిపోయేందుకు యత్నించగా ఎస్ఐ శ్యాంరాజు సిబ్బందిని అప్రమత్తం చేసి వారిని కట్లకుంట రోడ్డు సమీపంలో పట్టుకున్నారు. నిందితుల వద్ద ఉన్న గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ రాములు తెలిపారు. వీరికి సహకారం అందిస్తున్న మరో వ్యక్తి దీపక్ అలియాస్, సూరజ్‌లను త్వరలో అరెస్టు చేయనున్నట్లు డీఎస్పీ వివరించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మేడిపల్లి ఎస్ఐ శ్యాంరాజు, సిబ్బంది చంద్రశేఖర్, మహేశ్వర్, రాజశేఖర్, భగవాన్‌లకు డిఎస్పీ నగదు పురస్కారను అందించి అభినందించారు. ఈ సమా వేశంలో కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చోరీ కేసులో మూడు సంవత్సరాల జైలు శిక్ష

● రూ. 20,000 జరిమానా

సిరిసిల్ల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రెండు చోరీ కేసుల్లో నిందితుడికి మూడుసంవత్సరాల జైలు శిక్షతోపాటు ఒక్కొక్క కేసులో 10,000రూపాయల చొప్పున మొత్తం 20,000 జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణసీఐ కృష్ణ తెలిపారు. సీఐ కథనం ప్రకారం.. 21 జనవరి 2017న సిరిసిల్లమండలం పెద్దూర్ గ్రామంలోని ఒక ఇంట్లో దొంగతనం జరగగా తులం బంగారు, 15తులాల పట్టగొలుసులు అపహర ణకు గురయ్యాయని ఇంటి యజమాని మేకల లింగమయ్య ఫిర్యాదు చేశాడు. పోచమ్మవీధిలో ఉన్న అయ్యప్ప ఏజన్సీస్‌లో 7జూలై 2017న క్యాష్ కౌంటర్‌లో ఉన్న 18వెండి కాయిన్స్ 6 వన్‌గ్రామ్ గోల్డ్‌కాయిన్స్ మొత్తంవిలువ రూ.7,000వరకు చోరీ జరిగినట్లు మద్ది శ్రీనివాస్ అనేవ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఏఎస్సై రామచంద్రం కేసు నమోదు చేశారు. అనంతరం దర్యాప్తు అధికారి ఎస్ఐ శేఖర్ విచరాణ చేపట్టి చోరీకి పాల్పడిన ఎల్లారె డ్డిపెట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొట్టె అంజయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసిచేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై శేఖర్ కోర్టులో చార్జీషీటు దాఖలు చేయగా ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలిమల సందీప్ వాదించారు. సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడికి రెండు కేసులలో మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పది వేల చొప్పున 20,000 రూపాయల జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న సుప్మా సభ్యులు

గణేశ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని, అప్పటివరకు 2,4,6వ సెమిస్టర్ల పరీక్షల తేదీలను ప్రకటించవద్దని శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీఅండ్‌పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్(సుప్మా) అధ్యక్షుడు వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల తేదీలను ప్రకటిస్తే బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటుకళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత రిజిస్ట్రార్, పరీక్షల నియంత్రణ అధికారి దృష్టికి తీసుకెళ్లామ న్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ హామీలను నెరవేర్చకపోవడంతో సెమిస్టర్ పరీక్షల తేదీలను ప్రకటించవద్దని కోరినట్లు చెప్పారు. 20నెలలుగా ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, దీంతో యాజమాన్యాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని అన్నారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీపాద నరేష్ పలు విద్యాసంస్థల కరస్పాండెంట్‌లు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం



సిద్ధార్థ

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ ఫ్లై ఓవర్‌పై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షుల వివరాల ప్రకారం.. పెద్దపల్లి జిల్లా, గోదావరిఖనిలోని సప్తగిరికాలనీకి చెందిన అటికేటి సిద్ధార్థ(20), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మాయిగూడ సున్నంపట్టి గ్రామానికి చెందిన బంటు రాజ్‌కుమార్(19) ఓయూలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. న్యూకిన్నెర హాస్టల్లో ఉంటున్న వీరిద్దరూకలిసి మరో స్నేహితుడి బైక్‌తీసుకొని అడిక్‌మెట్‌వైపు బయలు దేరారు. ఫ్లై ఓవర్‌పైకి రాగానే బైక్ స్కిడ్ అయి ఫుట్ పాత్ మీదపడడంతో ఇద్దరి తలలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు గమనించి అంబులెన్స్‌కి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలిం చారు. మృతుల తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు. హెల్మెట్ పెట్టుకోకపోవడంతో తలకు బలంగా దెబ్బతగిలిందని డాక్టర్ తెలిపారు.

బ్రిడ్జి నిర్మాణమెప్పుడో..?

● శిథిలావస్థలో కల్వర్టు ● వాహనదారులకు ఇక్కట్లు



శిథిలావస్థలో ఉన్న లో లెవల్ బ్రిడ్జి

ఎలిగేడు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ అధికారుల అలసత్వం, ప్రజాప్రతి నిధుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అసమర్థత మూలంగా సరైన సౌకర్యం కల్పించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఎలిగేడు, జూలపల్లి మండలాల శివారు గ్రామాలైన ధూళికట్ట, కోనరావుపేట మధ్య గొర్రెకుంటపైనున్న కల్వర్టు శిథిలావస్థకు చేరుకొంది. ధూళికట్ట నుంచి కోనరావుపేట వరకు ఉన్న మట్టిరోడ్డును తారురోడ్డుగా నిర్మించేందుకు ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం నిధులు మజూరు చేసి పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించింది. రహదారి నిర్మాణం పూర్తి చేసిన అధికారులు ఒర్రెపై కల్వర్టును నిర్మించకుండా వదిలేశారు.



రెండు మండలాల ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ ఒర్రెపై 25ఏళ్ల క్రితం సిమెంటు పైపులు, ఇరు వైపుల సిమెంటు దిమ్మెలతో నిర్మించారు. వర్షాకాలంలో వరదతాకిడికి గురై దిమ్మెలు, మట్టి కొట్టుకొని పోయి శిథిలావస్థకు చేరుకుంది. ఎలిగే డు, జూలపల్లి మండలాలకు వెళ్లేందుకు దగ్గర రహదారి కావడంతో నిత్యం కార్లు, ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలు తిరు గుతుంటాయి. దీంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.

వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదు

తెలుకుంట రామప్ప చెరువు నుంచి వచ్చే వరద నీరు కొర్రెకుంట వరద రహదారికి సమీపంలో ఉన్న హుస్సేన్‌మియా వాగులో చేరుతోంది. వర్షాకాలంలో వరద ఉధృతి ఎక్కువ ఉండడంతో హుస్సేన్‌మియా వాగు ప్రవాహం అడ్డుగా నిలిచి ఒర్రెలో నీరు నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భారీ వర్షాలు కురిసిన ప్పుడు ఒక్కోక్కసారి రెండు రోజులపాటు ఒర్రెనుంచి దాటలేని పరిస్థితి ఉండేది. ఇరు వైపులా పంటపొలాలు ఉన్నందున రైతులు దాటేందుకు ఇబ్బం దులను పడుతున్నారు. ప్రభుత్వం హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



భూసారపు విజయ్‌గౌడ్, ధూళికట్ట

రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. వేసిన కొద్ది రోజులకు రహదారి దెబ్బతినకుండ నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి



పడాల నరేష్‌గౌడ్, ధూళికట్ట

వర్షాకాలంలో లోలెవల్ బ్రిడ్జి పై నుంచి నీరు ప్రవహిస్తోంది. అధికారులు ఇక్కడ హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి.

సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్స్ కట్

● మున్సిపల్ ఏఈతో పాటు ఇద్దరిపై కేసు

జగిత్యాల క్రైం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లాకేంద్రంలో సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్స్ కత్తిరించిన ఘటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఏఈ అనిల్‌తో పాటు ఇద్దరు సిబ్బందిపై టౌన్‌పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. జిల్లాకేంద్రంలోని 2023 సంవత్సరంలో మున్సిపల్ ఆధ్వర్యంలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో, పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పట్టణంలోని పాత బస్టాండ్, లడ్డు ఖాజా చౌరస్తా, బాలాజీ థియేటర్, న్యూ బస్టాండ్, అర్షివేచౌరస్తా, తీన్‌ఖని, మంచినీళ్ల బావి ఏరియాల్లో పోలీస్ శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎలక్ట్రిసిటీ విభాగంలో పనిచేస్తున్న నక్క భూమరాజంతో పాటు జాకీ అనేవ్యక్తి కేబుల్స్ తొలగించారు. రూ.60వేల విలువగల ఫైబర్ కేబుల్స్‌ను ధ్వసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు ఏఈ అనుమతితోనే సిబ్బంది కేబుల్ వైర్లను తొలగించినట్లు గుర్తించారు. దీంతో ఏఈతోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణుగోపాల్ పేర్కొన్నారు.

గిరిజన తండాల్లో ఎక్సైజ్ దాడులు

● బెల్లం పానకం, నాటుసారా ధ్వంసం



బెల్లం పానకాన్ని ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఎల్లారెడ్డిపేట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, రాజన్నపేట, కిష్టునాయక్ తండాల్లో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో నిల్వ చేసిన బెల్లంను గుర్తించారు. 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. రవాణాకు సిద్దంగా ఉన్న 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు సారా తయారీదారులపై కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. దాడుల్లో సిరిసిల్ల, కరీంనగర్ టాస్క్‌ఫోర్సు, ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్ఐలు శైలజ, మజీద్, సిబ్బంది కిషోర్‌కుమార్, సుమన్, రాకేశ్, యోగివర్మ, రాజు, మల్లేశ్, లలిత పాల్గొన్నారు.

డాక్టర్ నలిమెల, జూకంటి సాహిత్య సమాలోచన

అగ్రహారం డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సదస్సు



డాక్టర్ నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథం

సిరిసిల్ల, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): బహుభాషావేత్త కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ దాశరథి పురస్కార గ్రహీత, ప్రముఖ రచయిత జూకంటి జగన్నాథం సాహిత్యంపై రెండురోజుల జాతీయ సదస్సుకు ఏర్పాట్లు చేశారు. మంగళ, బుధ రెండు రోజులు వేములవాడ అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సిరిసిల్ల మానేరు రచయితలసంఘం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త నిర్వహణలో జరగనుంది. మంగళవారం తొలిరోజు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ అచార్య రవి కుమార్ జాస్తి ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. డాక్టర్ నలిమెల భాస్కర్, జూకంటి జగన్నాథంలు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, టీటీసీకేటీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సురేందర్‌రెడ్డి, ఎన్‌బీటీ ఇండియా దక్షిణ ప్రాంత ఇన్‌చార్జి డాక్టర్ పత్తిపాక మోహన్, ఆత్మీయ అతిథులుగా రచయితలు అన్నవరం దేవేందర్, మానేరు రచయితల సంఘం అధ్యక్షుడు టీవీ నారాయణ, సాహిత్య విమర్శకుడు ఎం నారాయణశర్మ పాల్గొననున్నారు.

చెడిపోయిన గుడ్ల పంపిణీ



నీటిలో తేలియాడుతున్న గుడ్లు

రామడుగు, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్లలో చెడిపోయిన గుడ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. అంగన్‌వాడీల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేసే గుడ్లు చెడిపోయి సీగుడ్లుగా మారాయని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. దీంతో గుడ్లను నీటిలో వేసి చూస్తే అన్నీ నీటిపైన తేలి ఆడుతూ కనిపించాయి. అంగన్‌వాడీ సెంటర్లలో లబ్ధిదారులకు సరైన సమయంలో గుడ్లను సరఫరా చేయకపోవడం వల్లనే ఇలా అవుతోందని ఆరోపణలు వస్తున్నాయి. బాల్యదశ లోనే ఈ విధంగా గుడ్లు సరఫరా చేయడం, పౌష్టికాహారంపై పలువురు పలురకాలుగా చర్చించుకుంటున్నారు. అంగన్‌వాడీ సెంటర్లలోని గుడ్ల సరఫరాను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఇలా జరుగుతోందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి డ్రాలో

కన్సోలేషన్ బహుమతి విజేతలు

మొదటి బహుమతి:
దేవునూరి శ్వేత శ్రీహర్ష,
ఎన్టీపీసీ, రామగుండం, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8099526655, 9849295656

ద్వితీయ బహుమతి:
గొడుగు శివకృష్ణ,
ద్వారకానగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా
ఫోన్ నం: 8309186418

తృతీయ బహుమతి:
ఎండీ అన్వర్ హుస్సేన్,
కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్
ఫోన్ నం: 7893860569



ఆంధ్రజ్యోతి లక్కీడ్రాలో పాల్గొన్న కరీంనగర్ యూనిట్ ఏజెంట్లు, సర్క్యులేషన్ సిబ్బంది





డ్రా తీసి విజేతలను ప్రకటిస్తున్న ఆంధ్రజ్యోతి కరీంనగర్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ కల్లెపు సంపత్‌రెడ్డి, బ్యూరో ఇన్‌చార్జి నగునూరి శేఖర్

1. కె. కన్నయ్య, బీసీ కాలనీ, కాగజ్‌నగర్, 6281366104
2. ముస్కం నారాయణ, వట్టెంల, వేములవాడ, 9908281937
3. మాచర్ల మారయ్య, చొప్పదండి,9010943370
4. కొండ జ్ఞానలీల, ఎండపల్లి, జగిత్యాల, 8106944132
5. సత్యనారాయణ, విద్యానగర్, సిరిసిల్ల, 90001611745
6. దూస సుధాకర్, పద్మనగర్, కరీంనగర్, 8121353553
7. ఎం. మెహివిష్, మామిండ్లవాడ, హుజూరాబాద్, 7794898579
8. ఒగ్గరి అయిలయ్య, పూడూరు, కొడిమ్యాల, 9390814171
9. మిట్టపల్లి సుదర్శన్, భగత్‌సింగ్ నగర్, కాగజ్‌నగర్, 996327616
10. పేరాల లక్ష్మి నారాయణ, మందులపల్లి, చేగుర్తి, కరీంనగర్, 9390275768
11. గుంత శంభయ్య, వరలక్ష్మినగర్, కరీంనగర్, 7893504695
12. మేరుగు శ్రీదేవీ, బజార్ ఏరియా, బెల్లంపల్లి, 9494025380
13. ఎన్. కనకరాజు, రాంనగర్, కరీంనగర్, 9603847790
14. మంచాల రాంబాబు, గ్రెయిన్ మార్కెట్‌రోడ్, జమ్మికుంట, 9849599375
15. గునిగంటి చక్రి, హాజీపూర్, మంచిర్యాల, 7386811868
16. ఎ.సాయికిరణ్, మెహర్‌నగర్, కరీంనగర్, 7095131913
17. ఎస్.ఎన్.జీ. వనజ, బ్యాంక్ కాలనీ, సుల్తానాబాద్ 9160957385
18. వాసాల డేవిడ్, క్రిస్టియన్ కాలనీ, పెద్దపల్లి, 9949144075
19. సంబరాజుల ఆయార, నర్సయ్యపల్లి, ధర్మపురి, 9618935562
20. కట్కూరి నరేష్ కుమార్, బోరిగాం, కాగజ్‌నగర్, 9182621056
21. కొండపాక శంకరయ్య, భవానీ నగర్, హుజూరాబాద్, 9347567236
22. బత్తుల జ్యోతి కుమార్, చందుర్తి, సిరిసిల్ల, 9494309439
23. డి. అభినందన్‌రెడ్డి, చింతకుంట, కరీంనగర్, 6301635007,
24. జానపట్ల కమల, రేకుర్తి, కరీంనగర్, 9440009303
25. లోక సుచిత్ర, 4-84, తిమ్మాపూర్ ఇబ్రహీంపట్నం, 8790537005
26. ఎ. సురేందర్ రెడ్డి, పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్, హుజూరాబాద్, 9849010950
27. వి. ప్రణీత్‌రెడ్డి, చిప్పలపల్లి, ముస్తాబాద్,6309611942
28) జి. తిరుపతి, సాయినగర్, వేములవాడ, 9490093187
29) కొమ్మినేని అఖిల, వీక్లీ బజార్, జగిత్యాల, 9100128145
30) ఎ. సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ రోడ్, సుల్తానాబాద్, 9849083199
31) నేరేళ్ల రవీందర్, మల్లికార్జున్ నగర్, గోదావరిఖని, 9849512849.
32) ఎండీ ఇఫాత్ హుస్సేన్, పేట్ మొహల్లా, సిర్‌పూర్ (యు), 7989722441.
33) కోడూరి అనిత, చైతన్యపురి, కరీంనగర్ , 8790468747.
34) గుత్తుల శ్రీనివాసరావు, ఓరియంట్‌సిమెంట్ కాలని, కాసిపేట, 9441540979.
35) ఎండీ రిజ్వానుద్దిన్, ఇంద్రా నగర్, సుల్తానాబాద్, 9177864663.
36) కె.సునిత, జి.పి. నగర్ 1, కరీంనగర్, 8099304154
37) ఒడ్డెబిట్టు వర్మ, నాంనూర్, హాజీపూర్, మంచిర్యాల, 9392039885.
38) ఆర్.రాంచంద్రం, కందుగుల, కరీంనగర్, 9618075388.
39) బి.నవ్యశ్రీ, బొంతుపల్లి, వీణవంక, 9160778985.
40) బండ సింధుషా, లక్ష్మీపూర్, కాల్వశ్రీరాంపూర్, 9849458012.
41) పసునూరి లత, చైతన్యనగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 9154644624.
42) గంట వెంకటేశ్, శాంతినగర్, మెట్‌పల్లి, జగిత్యాల, 8008390900.
43) జనగామ ముకేష్ రాజ్, వేములవాడ, 8919025322.
44) మన్‌హా మెహ్‌విష్, మామిండ్ల వాడ, హుజూరాబాద్, 7794898579.
45) కనుమల్ల సందీప్, పెద్దపల్లి, 9052488590.
46) మరాఠి రాజమల్లికార్జున్, నర్మాల, సిరిసిల్ల, 9573432434.
47) లక్ష్మినారాయణ, శ్రీరాంనగర్, కాగజ్‌నగర్, 6281516633.
48) నలపట్ల మల్లేశం, వేములవాడ, 9440073838
49) ఇ.సాత్విక లక్ష్మి, రాచపల్లి, ధర్మారం, 9490183338.
50) రేగుంట ప్రసాద్, గాంధీనగర్, లక్షెట్టిపేట, 8374825272.
51) దురిశెట్టి సత్యనారాయణ, బాలాజీ రోడ్, రాంనగర్, కోరుట్ల, 7386328515.
52) మతీన్ ఖాన్, కమాన్‌పూర్, 9949274280.
53) అటికేటి మితిల్ సాయి, హమాలివాడ, మంచిర్యాల, 9177988783.
54) గడికొప్పుల సాయిక్రిష్ణ, క్రిష్ణ కాలని, మంచిర్యాల, 9059351245.
55) పి.రాధ, భగత్‌నగర్, కరీంనగర్, 9618666346.
56) గోపగాని లక్ష్మినారాయణ గౌడ్, గంభీరావుపేట, సిరిసిల్ల, 9989170845.
57) శీలం మౌనిక, ఎఫ్.సి.ఐ, రామగుండం, 8686339313.
58) యం.సాయిచరణ్, మారుతి నగర్, కరీంనగర్, 8106176715
59) ఆర్.సుదర్శనం, భగత్‌నగర్, కరీంనగర్, 7893732181.
60) ఎం అజయ్, జ్యోతినగర్, కరీంనగర్, 7330741552.
61) పి.వేణుగోపాల్, పద్మశాలివీధి, కరీంనగర్, 9292104972.
62) కె.గంగుభాయ్, కోరుట్ల, జగిత్యాల, 9948775220.
63) కర్నకంటి శ్రీనివాస్ , హరిహరనగర్, కరీంనగర్, 9849029454.
64) బి.నరేష్ , చెన్నూర్, 9959590901.
65) హుమేరా తస్నీమ్, హుజూరాబాద్ , 7794898579.
66) సాగర్ల మల్లేష్ , కేషన్‌పల్లి, ముత్తారం, పెద్దపల్లి, 9391405372.
67) కె.సత్యనారాయణ, రొంపికుంట, పెద్దపల్లి, 84649982455.
68) ఇ.కిరణ్, కందుగుల, హుజూరాబాద్, 9676108574.
69) పొట్టివత్తిని చక్రపాణి, వాణినగర్, జగిత్యాల, 9848430507.
70) జి.రవి, ఆరేపల్లి, కరీంనగర్ 9346568671.
71. కనుకం ప్రెమ్‌కుమార్, పోచమ్మ వాడ, జగిత్యాల, 9392065740
72. డి. హర్షిణి రెడ్డి, జీలకుంట, పోత్కపల్లి, ఓడెల, 6303053702
73. జి.కమల, బోయవాడ కరీంనగర్, 9059260574
74. వి. స్వాతిక్, అల్గునూరు, కరీంనగర్, 95504036146
75. చాడ నరేందర్, భగత్‌నగర్, కరీంనగర్, 7416418788
76. జి. రజిత, రాంనగర్, కరీంనగర్ 6301333765
77. సునీత, హనుమాన్‌నగర్, కరీంనగర్
78. కె. శంకరయ్య, 9-6-227, రాంనగర్, కరీంనగర్,9440850216
79. ఆర్. చరణ్య, గణేష్‌నగర్, కరీంనగర్
80. ఎ. భాగ్యలక్ష్మి, శ్రీహరినగర్, కరీంనగర్, 9949165313
81. మామిడి మల్లారెడ్డి, హుజూరాబాద్, 9247808961
82. సిల్వకల అనిల్, నాగారం రోడ్, రాయికల్, 9542589591
83. జె.సమ్మక్క, పోచమ్మవాడ, కరీంనగర్, 8897561655
84. కె.రిత్విన్, కరీంనగర్, 7893502655
85. జి. సంగీత, రోజ్ టాకీస్ దగ్గర, కరీంనగర్, 6301675411
86. మారాల కిరణ్ కుమార్, ఖాన్‌పుర, కరీంనగర్
87. కె.సతీష్, గౌరెడ్డిపేట, పెద్దపల్లి, 9676445162
88. జి. మల్లేషం, గన్నేరువరం, 9989366441
89. కె.ఎస్. మౌలిక, ఎన్‌జీవోస్ కాలనీ, కరీంనగర్, 9618828542
90) కాల్వ మల్లేష్, సోమగూడెం, బెల్లంపల్లి, 8639057563.
91) ఎన్.శ్రీకాంత్‌రెడ్డి, తిరుమల్‌నగర్, కరీంనగర్, 9391552578.
92) ఎ.స్వాతి, ఎస్.బి.ఐ ప్రక్కన, ఐబి తాండూర్, మంచిర్యాల, 9014535552.
93) అర్బియా ఫిర్‌దోస్, మానకొండూర్, 8019664900.
94) సి.హెచ్.సాయిరాం, శివనగర్, కరీంనగర్, 9346549136.
95) తుమ్మ రామస్వామి, చెర్ల బూత్కూర్, కరీంనగర్, 9110715918.
96) ముత్యాల సురేష్,బల్వంతాపూర్, మల్యాల, జగిత్యాల, 9052900855.
97) పి.సంతోష్ రెడ్డి, గణేష్‌నగర్, కరీంనగర్, 8466035989
98) పి.రాజేందర్, మెహర్‌నగర్, కరీంనగర్, 9912178002.
99) తక్కిటి రవీందర్‌రెడ్డి, తిమ్మాపూర్, కరీంనగర్, 9959530550.
100) విద్యామరి వర్షిణి, అంబేద్కర్ నగర్, కరీంనగర్, 9502591500.

మంత్రి పొన్నం విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర మంత్రులు

కరీంనగర్ అర్బన్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రులు స్పందించారు. కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రతీరోజు నడపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల లేఖను పంపించారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి కరీంనగర్-తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రతీ రోజు నడిపే ప్రతిపాదనను పరిశీలించాలని సంబంధిత రైల్వే డైరెక్టర్‌ను ఆదేశించారు. తెలంగాణలో ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ప్రారంభించే ప్రతిపాదనపై చేసిన విజ్ఞప్తికి కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి స్పందించారు. హన్మకొండ జిల్లా వంగరలో నవోదయ విద్యాలయం ప్రతిపాదనను పరిశీలిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నంకు తెలిపారు.

రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో చాంపియన్‌గా విశ్వనాథ్ ప్రసాద్



రాష్ట్ర చదరంగ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి చదరంగం పోటీల్లో జిల్లాకు చెందిన విశ్వనాథ్ ప్రసాద్ చాంపియన్‌గా నిలిచాడు. హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రస్థాయి చదరంగం పోటీలను నిర్వహించారు. లీగ్ కం స్విస్ పద్ధతిలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆరు రౌండ్లలో ఆరు పాయింట్లు సాధించిన విశ్వనాథ్ ప్రసాద్ మొదటి స్థానంలో నిలిచాడు. అండర్-13 విభాగంలో జిల్లాకు చెందిన విశ్వనాథన్ చెస్ అకాడమీ క్రీడాకారుడు చిట్టుమల్ల కశ్యప్ 4.5 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. బి.అమన్ రామ్ నాలుగు పాయింట్లతో నాలుగో స్థానాన్ని సంపాదించాడు. అండర్-14 విభాగంలో ఎ.నిశిత్ 4.5 పాయింట్లతో నాలుగో స్థానంలో, అండర్-11 విభాగంలో ఎ.తన్వీష్ నాలుగు పాయింట్లు సాధించి నాల్గవ స్థానంలో నిలిచినట్లు విశ్వనాథన్ అకాడమీ కోచ్ కె.శివయ్య తెలిపారు. ఈ సందర్భంగా చాంపియన్‌షిప్ సాధించిన విశ్వనాథ్ ప్రసాద్‌తోపాటు ఇతర క్రీడాకారులను సోమవారం జ్యోతినగర్‌లోని అకాడమీలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చదరంగ శిక్షకులు కె.శంకర్, శ్రీనివాస్, మారుతి, సంధ్య, తిరుపతి, మల్లేశం, శివాని, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గోదావరిఖని, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటి వరకు నెరవేర్చలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీటి సమస్య ఏర్పడి పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతున్నారని, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నా ప్రభుత్వానికి పట్టవా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేయకపోవడం వల్లనే ప్రాజెక్టులో నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, తాగడానికి కూడా ప్రజలకు నీరు లేక తిప్పలు పడుతున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి గోస పేరుతో 180కిలో మీటర్లు పాదయాత్ర చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇక్కడ సమస్యలను విన్నవించారని, దీనిపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతు న్నారని, నాయకులు ఒక సారి గోదావరికి వెళ్లి చూస్తే అర్థమవుతుంద న్నారు. నాయకులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బీఆర్ఎస్ నా యకులు కౌశిక హరి, రాకం వేణు, బొడ్డు రవీందర్, గాదం విజయ, కల్వచర్ల కృష్ణవేణి, కవిత సరోజిని, అడప శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్, రామరాజు, బుర్రి వెంకన్న, కోడి రామకృష్ణ, పద్మ, వెంకటస్వామి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించాలి



కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు మే నెలలో వేసవి ప్రకటించాలని అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలకు పదవీ విరమణ బెనిఫిట్స్‌తో పాటు సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఎన్యూ మనేటర్లకు డబ్బులు ఇప్పించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షురాలు ఎదురుగట్ల మమత కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా కమిటి అధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తరలివచ్చి కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండి కొప్పుల పద్మ, ఉపాధ్యక్షులు కల్వకుంట్ల పద్మ, మంజుల, సుంకపాక వజ్రమ్మ, నేరేళ్ల జ్యోతి, ల్యాగల రమాదేవి, చొప్పరి అంజలి, ఎండిఆయేషా, జుట్టు సుజాత, మంచికట్ల నర్మాద, కొమిరే మంజుల, ఓరుగంటి శ్యామల, బైకవేణి వాని, తుంగతుర్తి పద్మ, రజని, సునిత పాల్గొన్నారు.

లింగాపూర్‌లో దొంగల బీభత్సం

- తాళం వేసిన ఇళ్లే లక్ష్యం
- ఎనిమిది ఇళ్ల తాళాలు పగులగొట్టి..
- ఐదు ఇళ్లలో నగదు, ఆభరణాలు దోచుకెళ్లిన దొంగలు
- ఆధారాలు సేకరించిన క్లూస్ టీం
- వివరాలు నమోదు చేసుకున్న పోలీసులు

శంకరపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం ఒక్క రాత్రే తాళం వేసి ఉన్న ఎనిమిది ఇళ్లల్లో దొంగలు పడి, అందిన కాడికి దోచుకెళ్లారు. రెండ్రోజులుగా ఆ గ్రామంలోని పలు కుటుంబాలు తీర్థయాత్రలు, జాతరలకు వెళ్లగా, మరికొంత మంది బంధువుల ఇళ్లకి వెళ్లారు. ఇదే



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ



ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్ సీఐ స్వర్ణజ్యోతి

అదునుగా భావించిన దొంగలు తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డారు. కవ్వ మణెమ్మ ఇంట్లో 5 తులాల పావు బంగారం, 13గ్రాముల వెండి, దేవుడి రాజయ్య ఇంట్లో రూ. 20వేల విలువ చేసే బైకు, కవ్వ బుచ్చమ్మకు చెందిన రూ.4వేలు నగదు, 1గ్రాము బంగారం (పుస్తెలు), నాగండ్ల శ్రీలతకు చెందిన 12గ్రాముల బంగారం, 20తులాల వెండి, చింత సరితకు చెందిన రూ.10 వేల నగదు, 40తులాల వెండి దోచుకెళ్లినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఏసీపీ శ్రీనివాస్‌జీ, రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్ఐ కొత్తపల్లి రవి దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించి వివరాలు సేకరించారు. గ్రామాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. క్లూస్ టీమ్ బృందం సంఘటన స్థలానికి చేరుకొని వేలిముద్రలు సేకరించారు. కవ్వ మణెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

- దర్శనానికి మూడు గంటల సమయం

వేములవాడ కల్చరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం సోమవారం భక్తజన సందోహంగా మారింది. వివిద ప్రాంతాల నుంచి రాజన్న ఆలయానికి తరలివచ్చిన భక్తులు కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకుని ఆలయ ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకునేందుకు భక్తులు క్యూలైన్‌లో సుమారుగా మూడు గంటలు నిరీక్షించారు. ధర్మదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్‌లలో బారులు తీరిన భక్తులు ఆలయంలోకి చేరుకోగా, బ్రేక్‌దర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు ముందుగా శ్రీలక్ష్మీగణపతిని దర్శించుకుని రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పార్వతి దేవి అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు. గండ దీపంలో నూనె పోస్తూ గండాలు తొలగిపోవాలని వేడుకున్నారు. రాజన్న అనుబంధ ఆలయాలైన భీమేశ్వరస్వామి వారిని దర్శించుకుని బద్దిపోచమ్మ తల్లికి మట్టికుండల్లో నైవేద్యం వండుకుని ఆలయానికి తరలివెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆర్అండ్ఆర్ కమిషనర్, ఐఏఎస్ అధికారి వినయ్‌కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఎమ్మార్వో విజయ్‌ప్రకాశ్, ఏఈవో అశోక్, శ్రీకాంత చారి ఉన్నారు. కాగా జబర్దస్త్ ఫేమ్ ముక్కు అవినాష్ రాజన్నను దర్శించుకున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ రాజన్నను దర్శించుకున్నారు.



స్వామివారి దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు







ఆలయ ఆవరణలో భక్తుల రద్దీ, ఆర్అండ్ఆర్ కమిషనర్, నటుడు ముక్కు అవినాష్‌కు రాజన్న ప్రసాదం అందజేస్తున్న అర్చకులు

● సంక్షిప్తంగా

కరీంనగర్ కల్చరల్: నగరంలోని గాంధీ రోడ్ టీటీడీ కల్యాణ మండపంలో నాలుగు రోజులుగా గుండ రాధాకిషన్, భక్త బృందం, వైదికుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హవన, పూజ, అర్చనాది ఆధ్యాత్మిక కార్యక్రమాలు సోమవారంతో ముగిసాయి.

కరీంనగర్ క్రైం: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను సోమవారం తెలంగాణ రాష్ట్ర రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ(ఆర్టీఏ) మెంబర్ పడాల రాహుల్, యువజన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కరీంనగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కృపాసాగర్, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విశాల్ ఉన్నారు.

● పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతని రిసోర్స్ పర్సన్స్ మాడిశెట్టి గోపాల్, అనంతాచార్య అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా సోమ వారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాంనగర్, సుభాష్‌నగర్ పాఠశాలల విద్యార్థులకు సీడ్ బాల్స్, వర్మీ కంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు.

భగత్‌నగర్: కొత్తపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు డీసీపీయూ పీవో శాంత తెలిపారు. సోమవారం కొత్తపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు.

● భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా నగరంలోని స్థానికంగా ఉన్న ఆయన విగ్రహానికి పీడీఎస్‌యూ జిల్లా ఉమ్మడి ప్రధాన కార్యదర్శి కుతాటి రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

● ఆర్టీసీ జోనల్ హాస్పిటల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్‌ను ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) నాయకులు సోమవారం కలిసి సమస్యలు వివరించారు. ఎస్‌డబ్ల్యూయూ (ఐఎన్‌టీయూసీ) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మల్లేశంగౌడ్ ఉన్నారు.

● నిర్బంధ పాలనతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. ఆశా వర్కర్ల అరెస్టు నేపథ్యంలో సోమ వారం ఆయన మాట్లాడారు. రేణికుంట టోల్‌గేట్ వద్ద అర్ధరాత్రి అక్రమ అరెస్టులు చేశారని మండిపడ్డారు.

సకాలంలో గుర్తిస్తే టీబీ నివారణ సులభం



హుజూరాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కరీనగర్ రూరల్/ హుజూరాబాద్/ జమ్మికుంట రూరల్ మార్చి 24, (ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధి బారిన పడిన ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, సకాలంలో గుర్తించి మందులు వాడితే నివారించడం సులభమని ఏరియా ఆస్పత్రి ఆర్ఎంవో సుధాకర్ రావు అన్నారు. సోమవారం హుజూరాబాద్, జమ్మికుంట ఏరియా ఆస్పత్రుల్లో వరల్డ్ టీబీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షతోపాటు, మందులు, పోషకాహార నిమిత్తం రూ.వెయ్యి అందిస్తున్నట్లు చెప్పారు.

కరీంనగర్ మండలం నగునూర్ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళశాలలో సోమవారం జాతీయ సేవా పథకం, సూక్ష్మ జీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూక్ష్మ జీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులు, అధ్యాపకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, వైస్ ప్రిన్సిపాల్ సమత, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి, సూక్ష్మ జీవ శాస్త్ర విభాగధిపతి గీతా రాణి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్‌నగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి కారణాలు, లక్షణాల, చికిత్సపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆకడమిక్ కోఆర్డినేటర్ ఇన్ మనోజ్ కుమార్, నారాయణ, అనిత, రమ్య, రవళి కృష్ణ, మౌనిక,రత్న ప్రభా, విద్యార్థులు పాల్గొన్నారు.

గణిత ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): గణిత ఒలింపియాడ్‌లో అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు జోనల్ ర్యాంకులు, బంగారు పతకాలు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను సోమవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే గణితంపై ప్రత్యేక శ్రద్ధ ఉండాలన్నారు. విద్యార్థులకు తరగతి గదుల్లో ప్రతి అంశంపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. గణిత ఒలింపియాడ్‌లో జతిన్ సిద్ధార్థ్, సాయివిగ్నేష్, పి.మాయాంక్ పేరటి, ఎ.విహాన్ కృష్ణ, జోయెల్ దేవిన్, కార్తికేయ, తన్మయి, అవంతిక పతకాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

కరీంనగర్ రూరల్, మార్చి 24ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు కరీంంనగర్ సహకార సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. సోమవారం కరీంనగర్ సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు వారు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారని, తద్వారా ప్రతీ గ్రామంలో ఎరువుల, విత్తనల కేంద్రాలు, శీతల గిడ్డంగుల రాల్పాటుకు వీలు కలుగుతుందన్నారు. వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు, డైరెక్టర్లు లత శంకరయ్య, ఎల్లయ్య వెంకట రవీందర్ పాల్గొన్నారు.

కేరళ తరహాలో 'ఉపాధి' కల్పించాలి

సుభాష్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కేరళ తరహాలో పట్టణ ప్రాంతాలు, విలీన గ్రామాల్లో ఉపాధిహామీ పనులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవ్వంపెల్లి అజయ్, వడ్ల రాజు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో పట్టణాలు, విలీన గ్రామాల్లో ఉపాధి హామీ కింద పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల్లో పనిలేక కార్మికుల కుటుంబాలు వీధిన పడే పరిస్థితి నెలకొందన్నారు.

బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ ఆర్ఎం

భగత్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ఆర్టీసీ రీజియన్ డిప్యూటీ రీజినల్ (మెకానికల్) మేనేజర్‌గా బి.వెంకటేశ్వర్‌రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌గా పనిచసిన వెంకటేశ్వర్‌రావు బదిలీపై కరీంనగర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా పర్సనల్ ఆఫీసర్ చంద్రయ్య, కార్యాలయ సూపర్‌వైజర్ రవి, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలయాల్లో హుండీల లెక్కింపు

కరీంనగర్ కల్చరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి) : దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో సోమవారం హుండీలను లెక్కించారు. సాయినగర్ విజయగణపతి సాయిబాబా దేవాలయం హుండీలను నెల 20 రోజులకు లెక్కించగా లక్షా 6 వేల 441 రూపాయలు, బస్టాండ్ సాయి నిలయ హుండీలను సంవత్సరానికి లెక్కించగా 96,333 రూపాయలు, కోతిరాంపూర్ గిద్దె పెరుమాళ్ల ఆలయంలో దసరా అనంతరం లెక్కించగా 24,834 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆయా ఆలయాల ఈవో ఎండపెల్లి మారుతి తెలిపారు. ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

సుభాష్‌నగర్, మార్చి 24(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ రెవెన్యూ క్లబ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ పనుల కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి కాళీచరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న ఎస్ఈ రమేష్ బాబు

గణేశ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై మహిళ మృతిచెందిన ఘటనలో బాధిత కుటుంబానికి కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్ బాబు సోమవారం 5లక్షల రూపాయల విలువ చేసే చెక్కును అందజేశారు. నికత్ తస్లీమ్ ఆగస్టు 19న ఇంట్లో వాషింగ్ మెషీన్ వద్ద విద్యుదాఘాతానికి గురై ప్రమాదంలో చనిపోగా ఎక్స్‌గ్రేషియా మంజూరైనట్లు తెలిపారు. డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ ఉపేందర్, డివిజనల్ ఇంజనీర్ టౌన్ జంపాల రాజం, ఏడీఈ టౌన్ 1 పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఏఈ టౌన్-1 శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అలీ పాల్గొన్నారు.

ప్రైవేటు కంపెనీలో ఉద్యోగాలకు వివేకానంద విద్యార్థుల ఎంపిక

గణేశ్‌నగర్,మార్చి24(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు కాన్‌స్టర్ అనే ప్రైవేటు కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సీహెచ్ శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో డేటా సెంటర్ సేల్స్ అసోసియేట్ ఉద్యోగాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థులు ఎస్.లావణ్య, జి.గాయత్రి, సీహెచ్ బిందు, అబ్దుల్ హాది, ఆర్యన్ కళ్యాణ్‌ను అభినందించారు.

విద్యుత్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు

గణేశ్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): సాంకేతికను అందిపుచ్చుకొని విద్యుత్ వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్నట్లు కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ రమేష్‌బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రతీ పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంబిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో నాణ్యతను మెరుగుపరిచేందుకు వినియోగదారులకు ఎదురయ్యే సగటు అంతరాయ వ్యవధిని సైదిగా, సగటు అంతరాయల సంఖ్యను సైఫీగా పేర్కొంటూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సైది, సైఫీ గణాంకాల ద్వారా విద్యుత్ అంతరాయాలు కలిగే ఫీడర్లపై దృష్టిసారించి పునరావృతం కాకుండాచర్యలు చేపపడుతున్నట్లు వివరించారు.

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల హరితహారం

భగత్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి):: కొత్తపల్లి మండలం బద్దిపల్లి, కమాన్‌పూర్ గ్రామాల్లో వాగేశ్వరీ కళాశాల విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా హరితాహారం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మెజీషియన్ నరేష్ మూఢనమ్మకాలు, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. వాగేశ్వరీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ చెన్నమల్ల చైతన్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కుందేటి సత్యనారాయణ, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఓదార్పు సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించింది బీఆర్ఎస్ సన్నాహక సమావేశం కాదని, ఓదార్పు సమావేశమని మాజీ మేయర్, బీజేపీ నాయకుడు యాదగిరి సునీల్‌రావు ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో విలేకరులతో మాట్లాడారు. సమావేశం నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని, ప్రతీసారి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. అయోధ్య నుంచి వచ్చినవి అక్షింతలు కావని, రేషన్ బియ్యం తెచ్చి అక్షింతలు పేరుతో పంచి ప్రజలను మోసం చేసి గెలిచారని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు అభివృద్ధి తెలియదనడం విడ్డూరంగా ఉందని, గంగుల కమలాకర్ గుడి నిర్మాణం చేశారని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. నాయకులు ప్రవీణ్, మొండయ్య, దుబాల శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో 26 శాతం టీబీ కేసులు



మాట్లాడుతున్న ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్

సుభాష్‌నగర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వ్యాప్తంగా నమోదైన టీబీ కేసుల్లో మన దేశంలో 26 శాతం ఉన్నట్లు కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ తెలిపారు. సోమవారం వరల్డ్ టీబీ డే సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాలులో కరీంనగర్ ఐఎంఏ, కరీంనగర్ చెస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 2030 వరకు టీబీని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనదేశంలో 2023లో 27 లక్షల టీబీ కేసులుంటే వాటిలో 25లక్షల మందిని డయాగ్నోసిస్ చేశామని, చికిత్స అందించి 89 శాతం విజయం సాధించామని తెలిపారు. 2015లో ప్రతీ లక్ష మందికి 237 టీబీ కేసులుంటే, 2023లో లక్షకు 195 కేసులు నమోదయ్యాయని తెలిపారు. అనంతరం చెస్ట్ ఫిజీషియన్ సమన్, సీనియర్ చెస్ట్ ఫిజీషియన్ వినయ్‌కుమార్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

జమిలి ఎన్నికలతో సమూల మార్పులు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

ఇల్లందకుంట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జమిలి ఎన్నికలతో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఇల్లందకుంటలో బీజేపీ మండలాధ్యక్షుడు భైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో వన్‌నేషన్.. వన్‌ఎలక్షన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతోపాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టిపెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక


దేవేందర్ రెడ్డి

జమ్మికుంట, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట టీబీసూపర్వైజర్ పడిదం దేవేందర్‌రెడ్డి మూడోసారి రాష్ట్ర స్థాయిఅవార్డుకు ఎంపికయ్యారు. 2015నుంచి ఆయన జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల్లో టీబీ వ్యాధినిర్మూలన కోసం కృషి చేశారు.

ఆన్‌లైన్ దరఖాస్తులో లోపాలను సవరించాలి

శంకరపట్నం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు స్వయంఉపాధి కల్పించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువవికాస పథకం ఆన్‌లైన్‌దరఖాస్తు ప్రక్రియలోని లోపాలను సవరించాలని బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జీ రాసమల్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా అర్హతఉన్న ప్రతిఒక్కరికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రేపు స్కూల్ షాపింగ్‌కాంప్లెక్స్ దుకాణాలకు వేలం

గన్నేరువరం, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధీనంలోని స్కూల్‌కాంప్లెక్స్‌లోఉన్న వ్యాపార దుకాణాల సముదాయానికి బుధవారం ఉదయం 11గంటలకు వేలంపాటను నిర్వహించనున్నట్లు కార్యదర్శి వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు బుధవారం ఉదయం పది గంటలలోపు జీపీలో పదివేలు డిపాజిట్ చేసి తమపేరును నమోదు చేసుకోవాలని కోరారు.

పనిచేయని డిజిటల్ కీ

గంగాధర, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ కార్యాలయంలో వివిధ సరిఫికేట్లు అందించే డిజిటల్‌కీ సోమవారం పనిచేయలేదు. సుమారు 7 వందల దరఖాస్తులు డిజిటల్ కీలేక నిలిచిపోయాయి. దీంతో అభ్యర్థులు రోజంత కార్యాలయం వద్ద నిరీక్షించారు. డీటీ లీవ్‌లో ఉన్నాడు. డీటీ కీ తోనే ఆదాయధ్రువీకరణపత్రాలు ఆమోదిస్తున్నాం. జిల్లా అధికారుల సహకారంతో సోమవారం మధ్యాహ్నం 3గంటల నుంచి ఆదాయ ధ్రువీకరణపత్రాలు ఆమోదిస్తున్నామని తహసీల్దార్ అనుపమ తెలిపారు.

మరోమారు వాయిదా పడిన వారసంత వేలం

గంగాధర, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): గంగాధర వారసంత వేలం రెండోమారు వాయిదా పడింది. అధికారులు గతేడాదిపాడిన వేలంకు పది శాతం కలిపి 1,67,75000లుగా నిర్ణయించారు. అయితేవేలంలో 1,45,06,000ల వరకు పాడిఅక్కడే నిలిచిపోయింది. ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్‌కు రాకపోవడంతో ఎంపీడీవోరాము మరోమారువాయిదావేస్తున్నట్లు ప్రకటించారు.

ఉపాధిహామీ పనిప్రదేశాల్లో కనీస వసతులు కరువు

చిగురుమామిడి, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీసవసతులు లేవని బీకేఎం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో కూలీలు పనులుచేస్తున్న ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతికూలీకి రోజుకు 600 రూపాయల వరకు చెల్లించాలని డిమాండ్ చేశారు.

సమస్యలకు నిలయంగా రాజీవ్‌నగర్‌కాలనీ

● సరఫరా కాని మిషన్ భగీరథ నీరు ● రోడ్డుమీద ప్రవహిస్తున్న మురుగునీరు


రాజీవ్‌నగర్‌లోని బుడగజంగాల కాలనీ


రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

మానకొండూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): మానకొండూర్ చివరన గుట్ట చుట్టూ ఎస్సీలతోపాటు బుడగజంగాలకు ప్రభుత్వం భూమి ఇవ్వడంతో వారు శ్వాశత నివాసాలతో రాజీవ్‌నగర్‌కాలనీని ఏర్పరుచుకున్నారు. అయితే కాలనీలో కనీసవసతులు కరువయ్యాయి. ఒక్కచేతి పంపు లేదు.మురుగు కాల్వలు అస్సలే లేవు. కాలనీవాసులు ప్రతిరోజువాడిన నీరంతా రోడ్లవెంబడి ప్రవహిస్తూ అపరిశుభ్రంగా మారుతోంది. మిషన్ భగీరథ నీరు రావడంలేదు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఓ మంచినీళ్ల బావి నుంచి ప్రతిరోజు నీటిని సరఫరా చేస్తుంటారు. అదికూడా ప్రతిరోజు కొద్దిసేపే సరఫరా చేస్తుండడంతో నీరు సరిపోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే, అధికారులు..

కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎంపీడీవో వరలక్ష్మి, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శి మంచినీళ్ల బావితోపాటు రాజీవ్‌నగర్‌కాలనీని సందర్శించారు. కాలనీలో మురుగుకాల్వలు లేక రోడ్డు వెంబడి పోతున్న నీరు, అపరిశుభ్రతను చూసి అవాక్కయ్యారు. మంచినీటి సమస్య ఏళ్ల తరబడి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

స్పందించిన ఎమ్మెల్యే పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు పనులు చేపట్టి మినీట్యాంకులు ఏర్పాటు చేసి ప్రతిరోజు నీటిసరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో పంచాయతీ కార్యదర్శి కాలనీలో శానిటేషన్ చేపట్టి, లీకైన పైప్‌లైన్‌ను మరమ్మతు చేపట్టారు. అయితే మిషన్ భగీరథ అధికారులు మాత్రం ఇంత వరకు మంచినీటి మినీట్యాంకులు ఏర్పాటుకు చేయకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

● మంచినీటికి అరిగోస పడుతున్నాం..
- కడమంచి పుల్లవ్వ, కాలనీవాసురాలు



ఏడాది పొడవునా మంచినీటికు అరిగోస పడుతున్నాం. మిషన్ భగీరథ నీరు అయితే మాకు అస్సలే తెలియదు. మంచినీళ్ల బావుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నరు. అవి కొద్దిసేపే ఇవ్వడంతో సరిపోతలేవు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మా గోసను అర్థం చేసుకొని మా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

● అన్నీ సమస్యలే..
- మోటం నర్సవ్వ, కాలనీవాసురాలు



బుడగ జంగాల కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. మురికి కాల్వలు, మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నం. మా సమస్యలు పరిష్కరించిన నాథుడులేడు. కొద్దిరోజుల క్రితం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కాలనీని సందర్శించి నీటిసౌకర్యం కల్పిస్తానని చెప్పిండు. ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

ఆశావర్కర్ల ముందస్తు అరెస్టు

హుజూరాబాద్/చిగురుమామిడి/తిమ్మాపూర్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశావర్కర్లను పోలీసులు సోమవారం ఉదయం అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయమైన హక్కులకోసం ఉద్యమాలు చేస్తున్న తమను నిర్బంధించడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వానికి తమపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మా డిమాండ్లను అమలు చేయాలన్నారు.


తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆశా కార్యకర్తలు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఒకచోట చేరిన పూర్వవిద్యార్థులు

జమ్మికుంట రూరల్, మార్చి 24 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 2010-11సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి జ్ఞాపకాలు నెమర వేసుకోని సంతోషం వ్యక్తం చేశారు. చదువు నేర్పిన గురువులను సన్మానించారు.

అవీ.. ఇవీ..

కరీంనగర్ అర్బన్: బీఆర్ఎస్ కార్యకర్త నిర్లక్ష్యంతో గాయపడిన మహిళా కానిస్టేబుల్‌కు మెరుగైన వైద్యం అందించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీం డిమాండ్ చేశారు.

రామడుగు: మండలంలోని రామడుగు, గోపాల్‌రావుపేట పదోతరగతి పరీక్షాకేంద్రాలను డీఈవో జనార్దన్‌రావు తనిఖీ చేశారు.

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలోని సీతమ్మవారికి సుమారు రూ.50వేల విలువ చేసే 6.54గ్రాముల బంగారు నెక్లెస్‌ను అదే గ్రామానికి చెందిన మంతెనకృష్ణ మూర్తి-విమలదేవి దంపతులు సోమవారం ఆలయ ఈవో సుధాకర్‌కు అందజేశారు.

సైదాపూర్: మండలంలోని వెన్కేపల్లి విశాల సహకారపరపతిసంఘం 64వ వార్షిక మహాసభ బుధవారం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కొత్తతిరుపతిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

-మండలంలోని వెన్కేపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయిని చిగుర్ల రామలక్ష్మి ఉపాధ్యాయరత్న పురస్కారం అందుకున్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పెద్దపాపయ్యపల్లిలోసోమవారం ముస్లింలు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేయగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ పాల్గొని ముస్లింలకు స్వీట్లు తినిపించారు.

గన్నేరువరం: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 50శాతం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లకు అవసరమున్న మహిళారైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి ఒకప్రకటనలో తెలిపారు.

- ఉగాది నుంచి రేషన్‌కార్డుదారులకు అందిస్తున్న సన్నబియ్యంపై తహసీల్ కార్యాలయంలో డీటీ నరసింహాచారి రేషన్ డీలర్లకు అవగాహన కల్పించారు.

చొప్పదండి: మండలంలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డికృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు.

తిమ్మాపూర్: మండలంలోని నల్లగొండలో విద్యుత్‌శాఖ అధికారులు సోమవారం విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు.

మానకొండూర్: నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం, గన్నేరువరం మండలాల్లో పైప్‌లైన్ల నిర్మాణానికి రూ.71.40లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు.